

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 19 ఏప్రిల్ 2025 5 పేజీలు




# ధరణి ఆపరేటర్ల భవిష్యత్తు గందరగోళం

సూర్య రాజంపేట

- కార్పొరేషన్ ఉద్యోగులకు ముప్పు..?
- రేవంత్ రెడ్డి సర్కారు పరిపాలనలో ఉద్వాసనల పెనుభూతం !
- 12 నెలల జీతం ఆపిన ప్రభుత్వం.?
- స్థానిక ఎమ్మెల్యే నుండి ఉప ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి వరకు వెళ్లిన ధరణి ఆపరేటర్లు.
- తెలంగాణ ప్రజా దర్బార్లో సీఎంకు డిప్యూటీ సీఎంకు వినతిపత్రం అందజేసిన ధరణి ఆపరేటర్లు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కలిసి వినతి పత్రం అందజేత

2లో



## భూ భారతి చట్టంపై
# అవగాహన కలిగి ఉండాలి

- సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారానికి త్వరలో మార్గదర్శకాలు
- నిర్ణీత గడువులోపు భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- ఆధార్ తరహాలో భూదార్ సంఖ్య కేటాయింపు
- భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవ గాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం డిచ్పల్లి మండలంలోని నడిపల్లిలో, మోపాల్ మండల కేంద్రంలో గల రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం ద్వారా రైతులకు.చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన




(మిగతా 2లో)

## వక్ఫ్‌బిల్ చట్టం చట్టబద్ధతపై
# సుప్రీం కోర్టులో విచారణ మొదలు

2లో

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

- కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీంకోర్టులో కేసు దాఖలు చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



## టౌన్ 3 , టౌన్ 4 , నిజామాబాదు రూరల్
# పోలీస్ స్టేషనులను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐ.పి.యస్ మంగళవారం టౌన్ 3 , టౌన్ 4 , నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్లను పర్యవేక్షించారు. పోలీస్ స్టేషన్లను మొత్తం తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ల పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా

(మిగతా 2లో)



# ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## - అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**సూర్య బోధన్**



సాలురా మండలంలోని సలాంపాడ్, కుమ్మన్‌పల్లి, సలాంపాడ్ క్యాంపు గ్రామాలలో జై బాపు- జైభీమ్- జై సంవిధాన్ ముగింపు కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సలాంపాడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.అనంతరం గాంధీజీ, అంబేద్కర్. విగ్రహాలకు పూలమాలలు వేసి రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేశారు. అలాగే మూడు గ్రామాలలో వివిధ వర్గాలను ప్రజలను, మహిళలను కలిసి రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలను పంచి భారత రాజ్యాంగ గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు మందర్నా రవి మాట్లాడుతూ సాలూరు మండలంలో గత వారం రోజులుగా జై బాపు -జై భీమ్ - సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను మండలంలో విజయవంతం చేసిన పార్టీమండల కార్యవర్గ సభ్యులకు, మండల పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలోఉమ్మడి బోధన్, సాలురా మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, అల్లే రమేష్, ఖాజాపూర్ అశోక్, ఛిద్రపు అనిల్, సాలురా క్యాంపు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కత్తుల మల్లన్న మందిరం నిర్మాణం కొరకు నిధులు మంజూరు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం బోదెపల్లి గ్రామంలో కత్తుల మల్లన్న గుట్టకు నూతన మందిరం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయడం జరిగింది ఈ నిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మరి యు బాల్కొండ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ సహకారాలతో 9.83. 443/-రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగింది ,వారికి గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు తరఫున వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది,శుక్రవారం రోజున శ్రీ గణేష్ జోషి ఆధ్వర్యంలో ప్రస్తు తం ఉన్న మందిరాన్ని తొలగించడాని కి పూజా కార్యక్రమాలు, యజ్ఞా లు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడే

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా క్యాంప్ బాగేపల్లి, వీరన్న గుట్ట, దూపల్లి గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను జరుపుకున్నారు. ఏసు క్రీస్తు త్యాగానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడే ను నిర్వహించుకోవడం జరుగుతుందని ఫాదర్స్ తెలిపారు. పగ, హింస స్వార్థంతో నిండన సమాజంలో ప్రేమ స్నేహభావాన్ని నింపడం కోసమే ఏసుక్రీస్తు శిలువ ఎక్కి త్యాగం చేశారని గుర్తు చేశారు. శిలువతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్ర మంలో చర్చి ఫాదర్స్ వినోద్, ఏంఎల్ రాజు, రవి,రాజు, బాల కిరణ్, మహిళలు సిస్టర్స్ పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయ స్లాబ్ పనుల ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ మాల సంఘ సభ్యులు నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయ స్లాబ్ పనులను, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికలకు ముందు సంఘ సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆర్థిక సహాయంతో స్లాబ్ పనులను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల ఇంఛార్జి ఏనుగు శ్రీదర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ , మోతే ప్రమీల, ప్రవీణ్ గౌడ్, రాములు,దొడ్లే రాజయ్య, బీజేపీ పార్టీ నాయకులు, మాల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తొలగించిన సైలెన్సర్లను - రోడ్డురోలర్ తో ధ్వంసం

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలో శబ్దకాలు స్యం చేస్తున్న వాహనాలపై సీపీ సాయి చైతన్య ప్రత్యేక దృష్టి పెట్టారు. నిబంధనలను ఉల్లంగిం చిన పలు వాహనదారులపై కోరాడ ఘులిపించారు .వాహనాలకు మోడీ ఫైడ్ సైలెన్సర్లు అమర్చి నాగరవాసులకు ఇబ్బంది గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకున్నారు. దింట్లో భాగంగా ఇటీవల వహనాలకు తొలగించిన సైలెన్సర్లను శుక్రవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వరుసగా పేర్చి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించారు. ఇకపై బైకులకు మోడీ ఫైడ్ సైలెన్సర్లను అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# నేడు భూభారతిపై రైతు వేదిక లో రైతులకు అవగాహన సదస్సు

## - తాసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధరణి స్థానంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టానికి సంబంధించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించడానికి భూభారతి పై అవగాహన సదస్సు ను నేడు శనివారం యెల్లారెడ్డి మండలంలో మీసన్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేస్తామని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు ఉంటుందని తాహాసిల్దార్ ప్రేమ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు మండల ప్రజలు రైతులు భూభారతి సదస్సుకు రావాలని కోరారు

# పుష్కర ఘాట్ లో అహల్య బాయ్ హెూల్కర్ విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ పుష్కర ఘాట్ లో అహల్య బాయ్ హెూల్కర్ మాతా జీ విగ్రహాన్ని ప్రతిష్టాపన కార్యక్రమాన్ని హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా చేపట్టారు. శుక్రవారం గోదావరి ఘాటుకు అహల్యాబాయ్ హెూల్కర్ నామకరణం చేసిన ఘాట్లోనే విగ్రహ ప్రతిష్టాపన చేపట్టడం సంతోషకరమన్నారు. 250 సంవత్సరాల క్రిందట శివాలయాన్ని కట్టించారని, 300 శతాబ్ది సందర్భంగా ఘాటుకు నామకరణం తో పాటు విగ్ర ప్రతిష్టాపన చేపట్టడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. హిందూ ధర్మ, సంప్రదాయ, ఆచారాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పిట్ల కృష్ణ మహారాజ్, ఆశ్రమ వ్యవస్థాపకులు సీతారాం తాగి మహారాజ్, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, మహిళలు, భక్తులు, సంఘ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల , కామారెడ్డి లో ఈ నెల 22 న ఉద్యోగ మేళ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో ప్రముఖ ఔషధ ఉత్పత్తి సంస్థ MSN ఫార్మా కంపెనీ ఆధ్వర్యంలో ఈ నెల 22 మంగళ వారం రోజు కళాశాల సెమినార్ హాల్లో ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా కె. విజయ్ కుమార్ తెలిపారు.ఈ ఉద్యోగ మేళాకు బీ.ఎస్సీ (కెమిస్ట్రీ) / పీజీ కెమిస్ట్రీ / బీ.ఫార్మసీ / డిప్లమా కలిగి ఉన్నవారు అర్హులుగా పేర్కొన్నారు . ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 22వ తారీకు మంగళవారం రోజు ఉదయం 10 :30 గంటల లోపు రెస్యూమే మరియు ఆకాడమిక్ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తో కళాశాలలో హాజరై సదవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. 9963192369, 9849826244

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో కృష్ణ మందిర్ వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సదాశివ్ నగర్ మండలంలోని కల్వరాల గ్రామానికి చెందిన కోట్ల శ్రీనివాస్ (43) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్వగ్రామం నుండి బిబిపేట మండల కేంద్రంలో జరిగే శుభకార్యానికి వెళ్తుండగా ఆగి ఉన్న లారీని ప్రమాదవశాత్తు తన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# వెలగనూరులో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వెలగనూరు గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని అచ్చంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార సంఘం చైర్మన్ నర్సింహారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన జొన్నలను కొనుగోలు కేంద్రంలోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు దళారులకు తక్కువ ధరకు జొన్నలను విక్రయించి నష్టపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రంలో విక్రయించే జొన్నల తేమశాతం 14 శాతానికి మించకుండా ఉండాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు 3371 ఉందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సంఘ కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, మానిటరింగ్ ఆఫీసర్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, రాజారాం, జగన్, సహకార సంఘ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# సిద్ధిరామేశ్వర్ నగర్ పెద్దమ్మ ఆలయంలో చోరీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ధి రామేశ్వర్ నగర్ గ్రామంలో ఉన్న పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం తెల్లవారుజా మున గుర్తుతెలియని దుండగులు ఆలయ తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి అక్కడ ఉన్న హుండీని బయటకు తీసుకువచ్చి హుండీలో ఉన్న డబ్బులను అపహరించుకుపోయారు. అలాగే అమ్మవారి పుస్తె మట్టెలతోపాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లినట్లు గ్రామ మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు లక్షల విలువైన సొత్తు చోరీకి గురైందని చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# నేడు నిజాంసాగర్ లో కల్తీకల్లు, డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య నిజాంసాగర్**

మండల కేంద్రంలోని బంజపల్లి గ్రామపంచాయతీలో శనివారం ఉదయం 8 గంటలకు కల్తీకల్లు, డ్రగ్స్ పై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి భీమ్ రావు శుక్రవారం తెలిపారు ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారు అన్నారు కల్తీ కల్లు, డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలను చైతన్య పరచడానికి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

## - గుడ్ ఫ్రైడే వేడుకలలో పాస్టరేట్ ఇన్చార్జి రెవ, సుధాకర్

**సూర్య- నవీపేట్**

ఏసుక్రీస్తు త్యాగానికి ప్రతికగా క్రైస్తవులు గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటారని దైవ సేవకులు రెవరెండ్ సుధాకర్ అన్నారు. మండలంలో గల నాగేపూర్ సిఎస్ఐ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో నాగేపూర్ పాస్టరేట్ పరిధిలో గల నాగేపూర్, తడగాం, అబ్బాపూర్(ఎం), తాడ్ బిలోలి గ్రామాలకు చెందిన వందలాది మంది క్రైస్తవ సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సేవకులు రెవ, సుధాకర్ దేవుని సందేశాన్ని అందిస్తూ యేసుక్రీస్తు సిలువ లో పలికిన ఏడు మాటలను వివరించారు. తండ్రి వీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరుని క్షమించమని శత్రువుల పట్ల కూడా ఆయన అపారమైన దయ, ప్రేమను



చూపించారని. నేడు నీవు నాతో కూడా పర లోకంలో ఉంటావు. మనము చేసిన పాపాలను దేవుడు ముందు ఒప్పుకుంటే దేవుడు రక్షణ కల్పిస్తాడని. అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి. ఏసుక్రీస్తు చనిపోయే ముందు తన తల్లి బాధ్యతను తన శిష్యులలో ఒకరైన యోహానుకు అప్పగిస్తారు. ఇది కుటుంబ బంధాలకు ఇవ్వాల్సిన విలువను తెలుపుతుందని. నా దేవా నా దేవా నన్ను ఎందుకు విడిచావు. ఇది వ్యదను, వదిలివేయడాన్ని సూచిస్తుందని. యేసు తన తండ్రి అయిన యెహోవాకు తన బాధ వివరిస్తున్నట్లని. సిలువపై చనిపోయే ముందు నాకు దాహంగా ఉంది. తన శరీరక బాధను వ్యక్తం చేస్తూ యేసు దేవుడిగా కాకుండా పూర్తిగా మానవుడిగా సిలువను మోసి ప్రజలను రక్షించారని. భూమి పైకి తన వచ్చిన పని పూర్తయిందని. పాపుల రుణం తీరిపోయిందనే దానికి సాంకేతికంగా సమాప్తమైనది అని చెప్పా రని. తండ్రి నా ఆత్మను నీ చేతికి అప్పగిం చుచున్నాను అని తన ప్రాణాలను వదిలేస్తారని. పరిశుద్ధ దేవుడికి తన ఆత్మాను అప్పగిస్తూ తన ప్రాణాన్ని వదిలి లోకానికి రక్షణ కల్పించారని ఆయన తెలిపారు. అనంతరం ప్రార్థన ముగించుకొని ఒకరికొకరు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలలో దైవ సేవకులు శ్రీనివాస్ తో పాటు కమిటీ పెద్దలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) ఎందుకు మంచిది

**సూర్య పిట్లం**



యేసును సిలువ వేసి చంపిన రోజునకు గుడ్ ఫ్రైడే అను పేరు పెట్టడం మనకు విచిత్రంగా అనిపించవచ్చు. ఒక అమాయకుని క్రూరమైన మరణాన్ని 'మంచి' అని ఎలా అంటాము? ఎందుకంటే ఏదైతే ఓటమిగా కనబడిందో, నిజానికి అది ఒక గొప్ప విజయం. యేసు కేవలం మంచి వ్యక్తి లేదా బోధకుడు మాత్రమే కాదు. ఆయన ఒక ప్రత్యేక ఉద్దేశ్యం నెరవేర్చడం కొరకు తండ్రి అయిన దేవుని చేత పంపబడ్డాడు చర్చి ఫాదర్ జయరాజ్ ప్రసంగించారు.మనలను రక్షించడానికి ఆయన తన ప్రాణాన్ని ఇష్టపూర్వకంగా అర్పించాడు. ఆ సిలువపై జరిగినది ప్రమాదవశాత్తు జరిగినది కాదు. ఇది ప్రపంచాన్ని రక్షించే దేవుని గొప్ప ప్రణాళికలో భాగం సిలువపై యేసు పాపం యొక్క శక్తిని మరియు సాతానును ఓడించాడు. బైబిల్ చెబుతున్న సత్యం ఏమంటే.. "దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి,మనకు అడ్డములేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధములనన్నిటిని క్షమించి, ఆయనతోకూడ మిమ్మును జీవింపచేసెనుబీ ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగా చేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను." ఆయన మరణమును గెలిచి తిరిగి రాజుగా లేచినాడు. యేసుక్రీస్తు తన మరణం ద్వారా మనలను రక్షించిన మంచి దినము గనుక గుడ్ ఫ్రైడే మంచిది. చర్చికి వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఇవాళ అన్న మొదలు పెట్టారు సీఎస్ఐ చర్చి సభ్యులు దీన్ దయాల్, పతి బాలరాజ్, జాన్, రేఖ,మాణిక్యం, భారతి, మరియమ్మ, మిరియం భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఆచారాలను, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**-సనాతన ధర్మాన్ని కాపాడాలి - హంపి పీఠాధిపతి విద్యానంద భారతి స్వామి**

**సూర్య రెంజల్**

పూర్వికులు తెలిపినటువంటి ఆచారాలను– సాంప్రదాయాలను, సాంస్కృతిని ప్రతి ఒక్కరూ పాటించాలని హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరుపాక్ష విద్యానంద భారత స్వామీజీ అన్నారు. రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో శుక్రవారం గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా స్కంద ఆలయ నిర్మాణం చేపట్టిన సందర్భంగా ఆలయంలో విఘ్నేశ్వర స్వామి, కుమార స్వామి, శ్రీ రుక్మిణి పాండురంగ, కేశవా మూర్తి విగ్ర ప్రతిష్టాపన మహోత్సవని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామీజీ చేతుల మీదుగా యంత్ర ప్రతిష్టాపన,శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామీ జీ మాట్లాడుతూ.... గత పూర్వికులు తెలిపినటువంటి ఆచారాలను, సంప్రదాయాలను, సాంస్కృతిని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. నేటి సమాజంలో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని వారికి భోజనం, విద్య, వైద్యం లాంటివి అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువ ంటి వారికి సౌకర్యాలను కల్పించినట్లయితే భగవంతునికి సమర్పించే డబ్బులను అందించినట్లయితే దైవఫలం లభిస్తుందన్నారు. మనవసేవే – మాధవసేవ లో భాగంగా భాగ్యస్వాముల అవుతారన్నారు. సంస్కృతిని రక్షించండి, సేవ చేయండి, చేసిన సేవ దైవజ్ఞకు చేరుతుందన్నారు. సంస్కృతిని రక్షిస్తేనే హిందు ధర్మం– సమాజం నిలుస్తుందన్నారు. తమ చుట్టూ ఉన్న వారికి, కుటుంబానికి మంచి చేస్తే పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ తిప్పేస్వామి, కందకుర్తి ఆశ్రమ వ్యవస్థాపకులు సీతారామ్ త్యాగ మహారాజ్, ప్రముఖులు సురేందర్ రెడ్డి, విఆర్ మోహన్ రెడ్డి, దుర్గారెడ్డి, సిబిఆర్ ప్రసాద్, సోమయాజులు, చంద్రశేఖర్, శ్యాంసుందర్, రాజారెడ్డి, కేశవ సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ శివకుమార్, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ వాసు జి, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, ప్రబంధకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సత్తా చాటుదాం.. చలో హైదరాబాద్.. చలో ఇందిరాపార్క్

**సూర్య బాన్సువాడ.**





ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసి, పోలీస్ కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడ్డ మలిదశ ఉద్యమ కారుల సత్తా చాటుకునే సమయంఆసన్నమైందని, ఈనెల 20, 21తేదీల్లోహైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నా కార్యక్రమంలో పాల్గొని డిమాండ్ల నెరవేర్చుకుందాంమని బాన్సువాడ నియోజక వర్గం మలిదశఉద్యమకారుల ప్రధానకార్యదర్శి ఉడుత గంగాధర్ గుప్తా, బాన్సు వాడ మండలం కమిటీ ప్రధాన కార్యదర్శి గంజి వార్ చందులు పిలుపునిచ్చారు. నిజాంబాద్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామం లోని ఉద్యమకారులు చలోహైదరాబాద్..చలోఇందిరాపార్కకార్యక్రమానికి విచ్చేసివిజయవంతం చేయాలని కోరారు.ప్రత్యేకరాష్ట్రంరాకముందు ఆంధ్ర పెత్తందారుల చేతిలో నష్టపోయామని, పోలీస్ కేసులతో ఇబ్బందు లు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడాఉద్యమకారులను పక్కన పెట్టడంజరిగిందని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలో రావడానికి మలిదశ ఉద్యమకారులను గుర్తిస్తామని, వారికి న్యాయం చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచారని వాటిని నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులడిమాండ్లు నెరవేర్చుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం జేఏసీ పిలుపుమేరకు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఉద్యమకారులందరూ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి, వారికి గుర్తింపు ఇవ్వాలన్నారు.

## ఈదురుగాలులకు మామిడి రైతుల తీవ్ర నష్టం

**సూర్య రాజంపేట**



పాల్వంచ మండలంలోని వాడి గ్రామం లో మామిడి రైతులకు ఈదురుగా లులు ఊహించని దెబ్బగా మారా యి. శుక్రవారం చోటుచేసుకున్న అకాల వాతావరణం కారణంగా పంట చేతికొ చ్చే సమయంలో మామిడి కాయలు భారీగా నేలరాలిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. వాడి గ్రామానికి చెందిన రైతు రామచంద్రం మాట్లాడుతూ, తాను సుమారు నాలుగు ఎకరాలలో మామిడి తోటను సాగు చేశానని, ఈ సారి మంచి దిగుబడి వస్తుందన్న ఆశలో ఉన్న సమయంలో ఈదురుగాలులు తన ఆశలపై నీళ్లు చల్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురుగాలులకు చాలావరకు కాయలన్నీ నేలరాలిపోవడంతో అమ్మకాలు లేకుండా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఏటా మామిడి రైతులు ప్రకృతి విపరీతాలతో నష్టపోతున్నారని, ప్రభుత్వ మద్దతు లేకపోవడంతో సమస్యలు పెరిగిపోతున్నాయని వాపోయారు. మామిడి పంటకు సంబంధించి పంట బీమా, మద్దతు ధర, నష్టపరిహారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

## లో వోల్టేజ్ సమస్య తీర్చిన విద్యుత్ అధికారులు

**సూర్య,లింగంపేట్**



ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ అధికారులు పనిచేస్తున్నట్లు ఎన్పీడీసీఎల్ ఏఈ సాయినాథ్ తెలిపారు. శుక్రవారం లింగం పేట్ మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటి సులోచన కాలనీలో లోవోల్టేజ్ సమస్య రాకుండా 63 కేవిఏ డిస్ట్రిబూటర్ ను బిగించడం జరిగిందన్నారు.కాలనీలో లో వోల్టేజ్ సమస్య ఎక్కువ ఉందని కాలనీవాసులు ఏఈ సాయినాద్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన విద్యుత్ అధికారిలో వోల్టేజ్ సమస్య రాకుండా నూతన ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేశారు.గల్లి వాసులు కొత్త ట్రాన్స్ఫారం బిగించిన విషయం తెలుసుకొని డిఈ విజయ సారథి,ఏడిఈ మల్లేష్ లకు శాలువతో సన్మానించి సంతోషం వ్యక్తీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాయినాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నాగరగౌడ్, దిశ కమిటీ మెంబర్ దేశ్ముఖ్ రాజు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్, సుప్పాల రాజు, సాజిత్,లైన్మెన్ లు వాయిద్, ఆదిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## యేసు నామస్మరణంతో మార్మోగిన చర్చిలు

**సూర్య- బాన్సువాడ**




క్రైస్తవులకు ప్రధాన పండగల్లో గుడ్ ఫ్రైడే ఒకటి. పండగ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరు లు, ఉదయం నుంచి ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గం లోని పలు చర్చిల్లో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో క్రైస్తవులు ప్రార్థనలు జరిపారు. యేసు నామస్వరంతో చర్చిలు మారుమోగాయి. ఆయా చర్చిల్లో దైవ సేవకులు యేసుగొప్పతనం గురించి వివరించారు. బాన్సువాడ సిఎస్ఐ చర్చిలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని దైవారాధన చేశారు. యేసు మరణం గురించి, గుడ్ ఫ్రైడే ప్రాధ్యానత గురించి రెవరెండ్ ఏసుదాసు విపులంగా భక్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా చర్చ్ మెంబర్ సూర్య జేమ్స్ మాట్లాడుతూ శనివారం బాన్సువాడలో నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు దేవ సుకుమార్, గడ్డం దేవదాస్, జార్జి స్టీవెన్, రీగన్, సూర్యజేమ్స్, గడ్డంశాంతకుమారి, తారా రాజేందర్, నరేంద్ర ప్రసాద్, సంజీవులు పెద్ద ఎత్తున క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర స్థాయి నాయకులు కృషి చేయాలి

**- తెలంగాణ ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్ వెల్లడి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ గాంధీభవన్ లో శుక్రవారం రోజున జహీరాబాద్ పార్ల మెంటు స్థాయి సమీక్ష సమా వేశం నిర్వహించిన Aicc ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా పటిష్టం చేయడానికి స్థానిక ఎన్నికల్లో ముందుకి వెళ్లడం గురించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్.ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి అందరు పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనని నాయకులపై చర్యలు ఉంటాయని హెచ్చరిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహా. గీత రెడ్డి. పీసీ విష్ణునాథ్. తోట లక్ష్మీ కాంతారావు. ఏనుగు రవీందర్ రెడ్డి. ఎ.చంద్రశేఖర్.కాసుల బాలరాజ్. కైలా శ్రీనివాసరావు జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు తదితరులుపాల్గొన్నారు.